www.prajasakti.com

ప్రజాశక్తి

ఆదివారం 8 అక్టోబర్ 2023

5

అన్నమయ్య

ప్రకృతి పరిరక్షణ మనందరి బాధ్యత

సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాసులు

మదనపల్లె అర్బన్: ప్రకృతి పరిరక్షణ మనందరి బాధ్యతని గ్రీన్ వ్యాలీ డైరెక్టర్ శ్రీనివాసులు అన్నారు. శనివారం స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ గోపతి బాలకృష్ణ ఆధ్వర్యంలో ప్రకృతి పరిక్ష, ప్లాస్టిక్ నిర్మూలన ఓజోన్ పొర రక్షణపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రపంచ స్థాయిలో గ్రీనరీ తగ్గుతున్నదని తెలిపారు. గ్లోబల్ వార్మింగ్ పెరుగుతున్నదన్నారు. ప్రకృతిలో గాలి, నీరు, భూమిని కాపాడుకోవలసిన బాధ్యత మన అందరిపైన ఉన్నదని చెప్పారు. హరిత విప్లవం సాగించాలని తెలిపారు. ప్రతి ఒక్కరు ఇందుకు నడుం బిగించాలన్నారు. విద్యార్థినులు తమ గ్రామాల్లో, తల్లిదండ్రులకు విపరీతమైన ఫెర్టిలైజర్స్ మందులు తగ్గించాలని పేర్కొన్నారు. భూమిని కాపాడాలని, చెట్లు ప్రతి ఒక్కరు ఎడాదిలో ఒకటి నాటి పెంచాలని తెలిపారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ రెడ్డప్ప రెడ్డి, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలను పూర్తిగా నిర్మూలించాలి

- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.ఎస్.జవహర్‌రెడ్డి

వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్, అధికారులు

ప్రజాశక్తి- రాయచోటి

బాల్య వివాహాలను పూర్తిగా నిర్మూలించాలని, విద్యార్థుల గ్రాస్ ఎన్రోల్మెంట్ రిజిస్ట్రేషన్ వంద శాతం పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కె.ఎస్ జవహర్‌రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. శనివారం విజయవాడలోని సిఎస్ క్యాంపు కార్యాలయం నుంచి స్త్రీ, శిశు సంక్షేమ, బాల్య వివాహల నిరోధక చర్యలు, పాఠశాల విద్య, హౌసింగ్, స్పందన గ్రీవెన్స్, గడప గడపకు మన ప్రభుత్వం, జగనన్నకు చెబుదాం తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్‌లతో సమీక్ష నిర్వహించారు. రాయచోటి కలెక్టరేట్‌లోని మినీ విసి హాల్ నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ గిరీష పిఎస్, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, తదితర జిల్లా అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ జిల్లాలో యుద్ధ ప్రాతిపదికన వందశాతం విద్యార్థులు గ్రాస్ ఎన్రోల్మెంట్ జరగాలన్నారు. పాఠశాలలో చేరని వారిని గుర్తించి తిరిగి వారిని పాఠశాలలో చేరే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. పదవ తరగతి ఫెయిల్ అయిన వారందరినీ తిరిగి పదిలో చేర్పించి ఎన్రోల్ చేయాలన్నారు. అలా చేయడం వల్ల వారికి అమ్మఒడి, జగనన్న విద్యా కానుక, మధ్యాహ్న భోజన పథకం తదితరాలు వర్తిస్తాయన్నారు. బాల్యవివాహాలు చట్టరీత్యా నేరమని బాల్యవివాహాలు జరిగితే ఎఫ్ఐఆర్ నమోదు చేసి కఠినంగా శిక్షించాలని సూచించారు. బాల్యవివాహాలు జరిగే హాట్ స్పాట్ ప్రాంతాలను గుర్తించి గోడల మీద ప్రజలకు అర్థమయ్యే విధంగా పెయింటింగ్‌తో బాల్య వివాహాల వల్ల జరిగే నష్టాల గురించి రాయించాలన్నారు. వివాహ కార్యక్రమాలను నిర్వహించే పురోహితులకు, పాస్టర్లకు, కళ్యాణ మండప నిర్వాహకులకు, బాల్యవివాహాలు జరగకుండా ఉండేందుకు అవగాహన కల్పించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న జగనన్న హౌసింగ్ ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి అయ్యేటట్లు చూడాలన్నారు. స్పందన కార్యక్రమం ద్వారా ప్రజల నుంచి వచ్చిన వినతులను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు క్లియర్ చేయాలన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తుందని ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు గుర్తించిన ప్రాధాన్యతా పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. రక్తహీనత లోపం ఉన్న గర్భిణులు ఆరోగ్య పరిస్థితులపై ప్రత్యేక దృష్టి పెట్టి వారికి సరైన పోషకాహారం అందేటట్లు చూసి రక్తహీనత నివారణకు కృషి చేయాలన్నారు. కలెక్టర్ గిరీష మాట్లాడుతూ 5 నుండి 18 సంవత్సరాల్లోపు బడి బయట ఉన్న పిల్లలందరూ గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్ సర్వేలో కచ్చితంగా నమోదై పాఠశాలల్లో చేరే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ విద్యాశాఖాధికారులను ఆదేశించారు. గర్భిణులు, బాలింతలు అనీమియా బారిన పడకుండా ఉండేందుకు, క్రమం తప్పకుండా పౌష్టికాహారం ఇవ్వాలని. చిన్నపిల్లలలో బరువు తక్కువ ఉండడం, ఎదుగుదలలోపం వంటి సమస్యలకు ప్రతి అంగన్వాడీ కేంద్రంలో నాణ్యమైన పౌష్టికాహారం అందించాలన్నారు. జిల్లా కేంద్రానికి రాలేని వారి సమస్యల పరిష్కారానికి మండల స్థాయిలో జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోందని మండల స్థాయి స్పందన కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ పిడి ధనలక్ష్మి, హౌసింగ్ పిడి శివయ్య, డిఆర్‌డిఎ పీడీ సత్యనారాయణ, అధికారులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు వేగవంతం : కలెక్టర్

ప్రజాశక్తి - రాయచోటి

జిల్లా కేంద్రంలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ గిరీష పి.ఎస్, ప్రభుత్వ విప్, శాసనసభ వ్యవహారాల సమన్వయకర్త, స్థానిక ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం రాయచోటిలో మండలం దిగువ అబ్బవరం గ్రామపంచాయతీ నక్కలవాండ్లపల్లి వద్ద 32.62 ఎకరాల విస్తీర్ణంలో నిర్మిస్తున్న క్రికెట్ స్టేడియం నిర్మాణ అభివృద్ధి పనులను, మాసాపేట శెట్టివాండ్లపల్లి వద్ద 40 ఎకరాల విస్తీర్ణం 2.25 చదరపు అడుగులలో నిర్మాణం చేయనున్న ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్, కలెక్టరేట్ వెనకవైపున నిర్మాణం తలపెట్టిన పనులను క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించి పరిశీలించారు. మొదట క్రికెట్ స్టేడియం ల్యాండ్ స్కేపింగ్ పనులు, భవన నిర్మాణ పనులు, రోడ్డు నిర్మాణం, స్టేడియం సరిహద్దుల చుట్టూ ఫెన్సింగ్ నిర్మాణం ఏర్పాటు తదితరాలపై పరిశీలించి రెవెన్యూ, ఆర్అండ్‌బి, మున్సిపల్ అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆ ప్రాంతంలో క్రికెట్ స్టేడియం రావడం వల్ల భూమి ధరలు పెరుగుతాయని ప్రభుత్వ స్థలాలను ఆక్రమణలు గురి కాకుండా తగు రక్షణ ఏర్పాటు చేయాలని రాయచోటి తహశీల్దార్లను ఆదేశించారు. క్రికెట్ స్టేడియం అభివృద్ధి వేగవంతం చేయాలని, త్వరితగతిన నాణ్యతగా పనులు పూర్తి చేయాలని, స్టేడియం చుట్టూ, స్టేడియం రోడ్డు కిరువైపులా చెట్లు నాటే కార్యక్రమాన్ని వెంటనే చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. మాసాపేట శెట్టివాండ్లపల్లి వద్ద 40 ఎకరాల విస్తీర్ణంలో చేపట్టనున్న ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్ నిర్మాణ ప్రాంతాన్ని, మ్యాపులను పరిశీలించారు. ప్రధాన రోడ్డు నుంచి ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్ వరకు ఎగుడు దిగుడుగా ఉన్న ప్రాంతాన్ని చదును చేసి 100 అడుగుల రోడ్డును నిర్మించాలని రెవెన్యూ, ఆర్అండ్‌బి అధికారులను ఆదేశించారు. అదే ప్రాంతంలో దూరంలో 15 ఎకరాలలో ఎస్‌పి కార్యాలయాన్ని నిర్మిస్తామన్నారు. ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్ నిర్మాణ ప్రాంతం సరిహద్దులు చుట్టూ పెద్ద పెద్ద రాళ్లను పాతి పేర్లు

అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న కలెక్టర్ గిరీష, ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

రాయించాలని కలెక్టర్ సూచించారు. కలెక్టరేట్ వెనకవైపున కలెక్టర్, జెసి, డిఆర్ఒ బంగ్లా నిర్మాణాలు తలపెట్టిన ప్రాంతంలో చేస్తున్న భూమి అభివృద్ధి పనులను, మ్యాపులను పరిశీలించి తగు సూచనలు జారీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ అధికారులు సమన్వయంతో పనులు వేగంగా పూర్తి చేయాలన్నారు. నూతనంగా ఏర్పడిన అన్నమయ్య జిల్లా రాయచోటి జిల్లా కేంద్రంలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులకు నిధుల పరంగా ఏదైనా సమస్య ఉంటే ప్రభుత్వంతో మాట్లాడి మంజూరు చేయడానికి తన వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. . చేపట్టిన పనులను నాణ్యతగా పూర్తి చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్, మున్సిపల్ చైర్మన్ ఫయాజ్‌బాష, ఆర్అండ్‌బి జిల్లా అధికారి సహదేవరెడ్డి, మున్సిపల్ కమిషనర్ గంగప్రసాద్, తహశీల్దార్ హేమంతకుమార్, రెవెన్యూ, ఆర్అండ్‌బి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

రైతులు, నిరుద్యోగులకు ప్రోత్సాహకాలు : ఎడి

ప్రజాశక్తి-పీలేరు

నేషనల్ లైఫ్ స్టాక్ మిషన్ ద్వారా ఔత్సాహిక రైతులు, నిరుద్యోగులకు పశుపోషణ రంగంలో ప్రోత్సాహకాలు అందిస్తున్నట్లు పశుసంవర్ధక శాఖ పీలేరు ఎడి శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. శనివారం స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీలో పీలేరు రైతు ఉత్పత్తిదారుల సంఘం రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ఎల్ఎమ్ ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గొర్రెలు, మేకలు, కోళ్లు, పందుల పెంపకం, పశు గ్రాసం, పశుదాణా తయారీ రంగాల్లో అమలు చేస్తున్న సబ్సిడీ పథకాల గురించి వివరించారు. అసంఘటిత రంగంగా ఉన్న పశుసంవర్ధక రంగాన్ని వ్యవస్థీకృత రంగంగా మార్చి, మాంసం, గుడ్లు, పాల ఉత్పత్తి పెంచడమే కాకుండా మార్కెటింగ్ సౌకర్యం కల్పించి తద్వారా గ్రామీణ అభివృద్ధి సాధించాలన్నదే ఎన్ఎల్ఎం లక్ష్యమన్నారు. 100 నుంచి 500 గొర్రెలు, 1000 కోళ్లు, 100 పందులతో కూడిన యూనిట్ల ఏర్పాటుకు ఎన్ఎల్ఎం ద్వారా కేంద్ర ప్రభుత్వం సహకారం అందిస్తుందన్నారు. ఆయా యూనిట్ల ఏర్పాటుకు యూనిట్ సామర్థ్యాన్ని బట్టి రూ.10 లక్షల నుంచి రూ.50 లక్షల వరకు 50 శాతం సబ్సిడీ రుణాలను అందిస్తోందన్నారు. అనుభవమున్న వ్యక్తిగత పశుపోషకులు రైతు ఉత్పాదక సంఘాలు స్వయం సహాయక సంఘాలు ఈ పథకాలకు అర్హులన్నారు. ఎన్ఎల్ఎం ద్వారా గ్రామీణ స్థాయిలో పాలు, మాంసం, గుడ్లు ఉత్పత్తిని

సమావేశంలో మాట్లాడుతున్న ఎడి శ్రీకాంత్‌రెడ్డి

పెంచకుని అధిక ఆదాయం పొందడమే కాకుండా సుస్థిర ఆదాయాన్ని సాధించుకోవచ్చని ఆయన తెలిపారు. మరిన్ని వివరాలకు పశుసంవర్ధక శాఖ అధికారులను సంప్రదించాలని ఆయన కోరారు. అనంతరం ఆయన ఎన్ఎల్ఎం విధి, విధానాలు, దరఖాస్తు చేసుకోవాల్సిన విధానం, అందుకు అవసరమైన డాక్యుమెంట్ల గురించి వివరించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యుడు బోధిషా వలి, పశువైద్య నిపుణుడు ప్రదీప్, ఎపి మాస్ ప్రాజెక్ట్ మేనేజర్ భార్గవి, సిఇఒ ప్రత్యూష, పూజిత, రైతులు పాల్గొన్నారు.

లోకేష్‌ను కలిసిన 'సుగవాసి'

ప్రజాశక్తి - రాయచోటి

రాజమహేంద్రవరం టిడిపి క్యాంపు కార్యాలయంలో ఢిల్లీ నుంచి వచ్చిన టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్‌ను నియోజకవర్గ టిడిపి నాయకులు సుగవాసి ప్రసాద్‌బాబు కలిశారు. ఈ సందర్భంగా రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీ చేయబోయే పార్టీ కార్యక్రమాల గురించి చర్చించినట్లు తెలిపారు. లోకేష్ బాబుతో పాటు అక్కడే ఉండే ముఖ్యనాయకులతో వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నానని పేర్కొన్నారు. మాజీ హోమ్‌మంత్రి నిమ్మకాయల చినరాజప్ప, మాజీ శాసన మండలి చైర్మన్ షరీఫ్‌ను మర్యాద పూర్వకంగా కలిసి పలు రాజకీయ అంశాలు మాట్లాడినట్లు పేర్కొన్నారు. **రాజంపేట అర్బన్:** టిడిపి జాతీయ కార్యదర్శి లోకేష్, భువనేశ్వరి, బ్రహ్మణిలను రాజంపేట పార్లమెంట్ లీగల్ సెల్ అధ్యక్షులు తరిగొపుల లక్ష్మీ నారాయణ శనివారం రాజమండ్రిలోని క్యాంపు కార్యాలయంలో కలిసి పరామర్శించారు. చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు తమ సంఘీభావాన్ని తెలిపారు. కార్యక్రమంలో రాజంపేట రూరల్ మండల పూర్వపు అధ్యక్షులు బాసినేని వెంకటేశ్వర్లు నాయుడు, సీనియర్ నాయకులు సింగన రామకృష్ణ పాల్గొన్నారు.

లోకేష్‌తో ప్రసాద్‌బాబు

రోబోటిక్ టెక్నాలజీదే భవిష్యత్తు

ప్రజాశక్తి - రాయచోటి

మనిషికి ప్రత్యామ్నాయంగా రోబోటిక్స్ టెక్నాలజీ వివిధ రంగాల్లో సేవలు అందిస్తోందని ప్రొఫెసర్ డాక్టర్ కిరణ్‌కుమార్ పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని సాయి ఇంజినీరింగ్ కళాశాలలో 'రోబోటిక్ ప్రోగ్రామింగ్ విత్ పైథాన్' అనే అంశంపై ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ విభాగం ఆధ్వర్యంలో వర్క్‌షాప్ నిర్వహించారు. కార్యక్రమానికి హైదరాబాద్ నుంచి ప్రొఫెసర్ డాక్టర్ కిరణ్ కుమార్ రిసోర్స్ పర్సన్‌గా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనిషికి ప్రత్యామ్నాయంగా రోబోటిక్స్ టెక్నాలజీ వివిధ రంగాల్లో సేవలందిస్తుందని చెప్పారు. వివిధ రంగాల్లో భవిష్యత్తులో రోబోటిక్స్ పాత్ర ఎక్కువగా ఉంటుందని తెలియజేశారు. వర్క్‌షాప్‌లో ప్రోటో టైప్ రోబోటిక్స్‌కు, పైతాన్ లాంగ్వేజ్ ద్వారా అనుసంధానించడాన్ని విద్యార్థులకు కూలంకుషంగా వివరించారు. ఇలాంటి వర్క్ షాప్‌లో పాల్గొనడం ద్వారా విద్యార్థులు వివిధ సంస్థలు నిర్వహించే ఇంటర్న్‌షిప్ ప్రోగ్రాములకు అర్హత సాధించవచ్చని అభిప్రాయపడ్డారు. సాయి విద్యాసంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ రోబోటిక్స్ టెక్నాలజీ పారిశ్రామిక, బ్యాంకింగ్, వైద్య, ఆరోగ్య, ఆటోమోటివ్, వ్యవసాయ రంగాల్లో ఇప్పటికే గణనీయమైన సేవలను అందిస్తుందని తెలియజేశారు. ఈ రంగంలో అధిక వేతనంతో కూడిన ఉద్యోగ, ఉపాధి అవకాశాలుంటాయని విద్యార్థులకు సూచించారు. రోబోటిక్ టెక్నాలజీ లాంటి కొత్త కోర్సులపై విద్యార్థులు ఆసక్తి కనబరిచి ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకోవాలని తెలియజేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి.బాలాజీ, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉత్తమ సేవలతోనే సమాజంలో గుర్తింపు

ప్రజాశక్తి - రాయచోటి

విద్యార్థులకు అందించే ఉత్తమ సేవలతోనే ఉపాధ్యాయులకు సమాజంలో గుర్తింపు లభిస్తుందని ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి అన్నారు. సంబేపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం 'ప్రాంతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు"గ్రహీత తిప్పాయపల్లె శంకరయ్యకు పౌర సన్మాన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ పాఠశాలలో సాంఘికశాస్త్రం ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న శంకరయ్యను అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా అవార్డు ఇచ్చి గౌరవించడం తమకెంతో గర్వంగా ఉందన్నారు. విద్యా ర్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు, వారి సర్వతోముఖాభివృద్ధికి శంకరయ్య చేస్తున్న కృషి ఎనలేనిదన్నారు. అనునిత్యం పాఠశాల అభివృద్ధికి పాటుపడుతూ సమర్థవంతంగా విధులు నిర్వహిస్తున్న శంకరయ్య సేవలు పలు వురికి ఆదర్శనీయమన్నారు. అనంతరం శంకరయ్యను పూలమాలలతో, దృశ్శాలువులతో సత్కరించారు. కార్యక్రమంలో పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ బుజ్జి రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, ప్రజలు పాల్గొన్నారు.

సమిష్టి కృషితో దసరా ఉత్సవాలను జయప్రదం చేద్దాం

ప్రజాశక్తి - రాయచోటి

సమిష్టి కృషితో సంబేపల్లె శ్రీ దేవరరాయి నల్లగంగమ్మ తల్లి దసరా ఉత్సవాలను జయప్రదం చేద్దామని ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి అన్నారు. రాయచోటి పట్టణానికి చెందిన షిర్డీ సాయి మహిళా డిగ్రీ అండ్ పిజి కళాశాల డైరెక్టర్ మనోజ్ కుమార్ రెడ్డి, వైవి నాగిరెడ్డి విద్యాసంస్థల అధినేత జయప్రకాష్ రెడ్డి సహకారంతో ముద్రించిన పోస్టర్లను ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీ దేవరరాయి నల్లగంగమ్మ తల్లి ఆలయంలో ఈ నెల 18 నుంచి 23 వ తేదీ వరకు అత్యంత భక్తి శ్రద్ధలతో, పెద్దఎత్తున దసరా ఉత్సవాలును నిర్వహిస్తుండడం అభినంద నీయమన్నారు. అమ్మవారిని రోజుకొక అలంకారంలో తీర్చిదిద్దడం, రోజూ హోమాలు నిర్వహించేలా కార్యక్రమాలు చేపట్టడం సంతోషకరమన్నారు. డిసిఎంఎస్ మాజీ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్ రెడ్డి, ఆలయ నిర్మాణ కర్త మునగా మురళీ స్వామి, మండల నాయకులు వివి ప్రతాప్ రెడ్డి, సర్పంచ్ అంచల రామచంద్ర, ఎంపిటిసి శ్రీధర్ రెడ్డి,చింతల జనార్దన్ రెడ్డి, ఆర్ఎంపీ వీరశంకర్, డీలర్ సుధీర్ రాజు, చిన్నమండెం కూటాల నారాయణప్ప, యూత్ లీడర్ కిషోర్ పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థి నైతిక విలువలు అలవర్చుకోవాలి

ప్రజాశక్తి-రాయచోటి

విద్యార్థి దశ నుండే నైతిక విలువలు అలవర్చుకోవాలిని మానవతా చైర్మన్ అరమటి శివగంగిరెడ్డి, అధ్యక్షులు చింతం వెంకట్రాంరెడ్డి, ప్రధానోపాధ్యాయులు శివ శంకర్‌రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని మాసాపేట సుగువాసి రాజారాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మానవత అధ్యక్షులు చింత వెంకటరామిరెడ్డి, చైర్మన్ అరమాటి శివగంగిరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు ఆనంద రెడ్డి, మాజీ అధ్యక్షులు గుండ్లపల్లి వెంకటేష్, రామచంద్రరెడ్డి అధ్వర్యంలో విద్యార్థులకు నైతిక విలువల పై అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సందర్భంగా శివగంగ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులలో క్రమశిక్షణ, మంచితనం పెద్దలను గౌరవించుకున్నప్పుడే వారు భవిష్యత్తులో మంచి లక్ష్యాలను అధిరోహించగలరన్నారు. ప్రస్తుత సమాజంలో విద్యార్థులు సెల్ ఫోన్ అధికంగా ఉపయోగించడం వల్ల చదువుపట్ల ఏకాగ్రతను కోల్పోవాల్సి వస్తుందన్నారు. మానవతా మండల శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు నైతిక విలువలపై అవగాహన సదస్సును కల్పిస్తూ వారికి ప్రశంసా పత్రాలతో పాటు నగదు ప్రోత్సాహకాలను అందజేస్తామని తెలిపారు. చందన, శివకుమార్, సుష్మ తాజ్ అనే విద్యార్థులకు మానవత ప్రశంసా పత్రాలతో పాటు నగదు ప్రోత్సాహకాలను అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆంజనేయులు, ఇలియాస్ బాషా, వేణుగోపాల్ రాజు, పీడీలు జగదీశ్వరయ్య, మనోహర్ రెడ్డి, జానకి, కె. రమాదేవి, డి.వీరమాదేవి, విద్యార్థులు పాల్గొన్నారు.

సృజనాత్మక శక్తిని పెంపొందించుకోవాలి : జడ్జి

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

యువత సృజనాత్మక శక్తిని పెంపొందించుకోవాలని రాజంపేట జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ పి.శంకర్ అన్నారు. శనివారం స్థానిక ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాలలో బిటెక్ మొదటి సంవత్సరం విద్యార్థులకు పర్సనాలిటీ డెవలప్మెంట్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తమలో నిద్రాణమైన సృజనాత్మకత శక్తిని వెలికితీయవలసిన అవసరం ఉందని తెలిపారు. విద్యార్థులు తమ జీవన ప్రమాణాలను మెరుగుపరచుకోవాలన్నారు. ప్రపంచ దేశాలు సైతం ఆశ్చర్యపరిచే కొత్త కొత్త ఆవిష్కృతములు సాధించి శోధించాల్సిన అవసరం ఉందని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగారెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.సతీష్ బాబు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో బాగా చదువుకొని అభివృద్ధి చెందాలని వివరించారు. కార్యక్రమంలో అడ్వకేట్ వై.సంజీవ రాయుడు, సిహెచ్ రామాంజనేయులు పాల్గొన్నారు.

మసీదుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

కడప పీఠాధిపతి అరీఫుల్లా సాహెబ్ మస్తాన్ వలీ దర్గా కమిటీకి ఇచ్చిన ఆదేశాల మేరకు పట్టణంలోని మస్తాన్ వలీ దర్గాలో మిలాది నబి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ ఎస్.ఎ.కరీముల్లాను దర్గా కమిటీ ఉత్సవాలకు ఆహ్వానించారు. శనివారం కరీముల్లా దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి చాదర్ సమర్పించారు. దర్గా ఉత్సవ కమిటీ పెద్దలు కరీముల్లాను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కరీముల్లా మాట్లాడుతూ దర్గాలు, మసీదుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపుతోందన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి సహకారంతో అనేక అభివృద్ధి పనులు జరుగుతున్నాయని గుర్తు చేశారు. వక్ఫ్ బోర్డు ఆస్తులు సంరక్షణకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని వెల్లడించారు.

చదువుకుంటేనే ఉపాధి అవకాశాలు

వర్క్‌షాప్‌కు వచ్చిన విద్యార్థులతో అధ్యాపకులు

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

విద్యార్థులు బాగా చదువుకుంటేనే ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్ రిసోర్స్ పర్సన్ టి.పవన్ అన్నారు. శనివారం మిట్స్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్ విభాగం ఆధ్వర్యంలో హాండ్స్ ఆన్ సెషన్ ఆన్ మెషిన్ లెర్నింగ్ అల్గోరిథమ్స్‌పై విద్యార్థులకు వర్కుషాప్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ విద్యార్థులను జాబ్ మార్కెట్ డిమాండ్‌ను అనుగుణంగా తీర్చిదిద్దడానికి, అవసరమైన స్కిల్స్ పెంపొందిస్తూ ఫ్యూచర్ రెడీ వర్క్‌ఫోర్స్‌గా తీర్చిదిద్దడంతో తమ వంతు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. భవిష్యత్‌లో విద్యార్థులు ఉపాధి ఉద్యోగవకాశాలను చేజిక్కించుకోవడంలో మెషిన్ లెర్నింగ్ ప్రోగ్రామ్స్ కీలక పాత్ర పోషిస్తాయన్నారు. మెషిన్ లెర్నింగ్‌లో సూపర్‌వైజ్డ్ లెర్నింగ్, డీప్ న్యూరల్ నెట్‌వర్క్స్, ప్రాబబిలిస్టిక్ గ్రాఫికల్ మోడల్స్, డైమెన్షనాలిటీ రిడక్షన్, అన్‌సూపర్వైజ్డ్ లెర్నింగ్ వంటి అంశాలపై విద్యార్థులు పట్టు సాధించాలని సూచించారు. మెషీన్ లెర్నింగ్ మనుషుల ప్రమేయం లేకుండా ఒక కంప్యూటర్ ప్రోగామ్ స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకొని, సమస్యలకు సరైన సమాధానాలను కనిపెట్టగలిగే సామర్థ్యాన్ని సంతరించుకున్న అంశమే ఈ మెషిన్ లర్నింగ్ అంటారన్నారు. మెషిన్ లర్నింగ్ టెక్నాలజీ రోజు రోజుకీ ఇమేజ్ రికగ్నిషన్, స్పీచ్ రికగ్నిషన్, వ్యాధి నిర్ధారణ, బ్యాంకింగ్ వ్యవస్థ, విద్యారంగం వంటి రంగాల్లో విస్తరిస్తోందని తెలిపారు. విద్యార్థులు పరిశోధనలలో కూడా ఈ రంగంలో రాణించవచ్చన్నారు. కార్యక్రమంలో విభాగాధిపతి డాక్టర్ చొక్కనాదం, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వైసిపి పాలనలో వ్యవస్థలు నిర్వీర్యం : ఆర్ఆర్

ప్రజాశక్తి - రాయచోటి

వైసిపి నాలుగున్నరేళ్ల పాలనలో వ్యవస్థలన్నీ నిర్వీర్యం అయ్యాయని మాజీ ఎమ్మెల్యే రమేష్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన రిలే నిరాహార దీక్షలు 29వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అసలు పోలీసు వ్యవస్థ ప్రజల కోసం పనిచేస్తుందా, లేక వైసిపి నాయకుల కోసం పనిచేస్తుందా అని సందేహం వ్యక్తం అవుతుంది అన్నారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనలు వెల్లువెత్తుతున్న వేళ ఎక్కడ చూసినా గృహనిర్బంధాలు వాహనాలు రోడ్డుమీదికి రాకుండా బారికేట్లు ఏర్పాటుచేసి ప్రజలను భయ భ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు బోన మల ఖాదర్‌వలీ, సహదేవరెడ్డి, రమేష్‌బాబు, శ్రీనివాసులు, రాజు, సుబ్బరా యుడు, రామకృష్ణగౌడ్, అమావాస్య రెడ్డయ్య, భాస్కర్‌రాజు, నాగేంద్రారెడ్డి, సయ్యద్‌పీర్, రియాజ్, చిన్న వెంకటయ్య, వెంకటేష్, వాసుదేవ రెడ్డి, భాస్కర్, నీలకంఠారెడ్డి, అన్నయ్య, ప్రసాద్, నరహరి, ప్రభాకర్, వీర నాగిరెడ్డి, చంద్రమౌళి, రమణయ్య, సత్యనారాయణ, సుధాకర్, రెడ్డయ్య పాల్గొన్నారు. టిడిపి నియోజకవర్గ టిడిపి నాయకుడు మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో నల్ల వస్త్రాలు, నల్లరిబ్బనలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రాంప్రసాద్ మాట్లాడుతూ గుడ్డి ప్రభుత్వం కళ్లు తెరిపిద్దాం అనే కార్యక్రమం సందర్భంగా కాగడాలు, కొవ్వొత్తులతో, టార్చ్ లైట్లతో నిరసన తెలిపామన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెంకటరామిరెడ్డి, టిడిపి నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి, ఆంజనేయరెడ్డి, మద్దిరాల అనిల్ కుమార్, శివారెడ్డి, సూరి, కొండ

రాయచోటి : కాగడాలతో నిరసన తెలుపుతున్న టిడిపి నాయకులు

పాల్గొన్నారు. **మదనపల్లె అర్బన్ :** ఎపిని అభివృద్ధి పథంలో నడిపించి, నిరంతరం రాష్ట్ర శ్రేయస్సు, ప్రజల సంక్షేమం కోసం తపనపడే నాయకుడు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడని మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్ పేర్కొన్నారు. శనివారం బాబుకి తోడుగా నియంతపై పోరాటానికి మేము సైతం రిలే నిరాహారదీక్ష 24వ రోజు కొనసాగింది. కార్యక్రమంలో యువ నాయకులు దొమ్మలపాటి యశశ్వి రాజ్, నియోజకవర్గ పరిశీలకులు చలపతి నాయుడు, నాయకులు ముసలికుంట నాగయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు. **పుల్లంపేట :** మండల పరిధిలోని రెడ్డిపల్లిపేటలో చంద్రబాబుకు మద్దతుగా గ్రామస్తుల ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పిడికిలి

ప్రజా'దృష్టి'

మరోసారి ఉక్కు పిడికిలి బిగిసింది. 2014 రాష్ట్ర విభజన చట్టంలో పేర్కొన్న హామీల్లో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు హామీ ప్రధానమైంది. అప్పటి యుపిఎ, ఎన్‌డిఎలు సంయుక్తంగా రాష్ట్రాన్ని విభజించడం అందరికీ తెలిసిందే. తీవ్రంగా నష్టపోయిన ఆంధ్ర రాష్ట్రంలో ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేస్తామని పార్లమెంటు సాక్షిగా ఇచ్చిన హామీ తొమ్మిదిన్నరేళ్లుగా నీరోడుతోంది. 2014 సార్వత్రిక ఎన్నికల్లో ఎన్‌డిఎ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి విభజిత ఆంధ్ర రాష్ట్రానికి ఇచ్చిన ప్రధాన హామీల్లో ఏఒక్కటినీ అమలు చేయలేదు. దేశంలోనే అత్యంత వెనుకబడిన ప్రాంతాల్లో రాయలసీమ ముందజంలో ఉంది. ఇటువంటి ప్రాంత అభివృద్ధి పట్ల కేంద్రంలోని బిజెపి సర్కారు తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరించింది. ఇటువంటి పరిస్థితుల్లో రాష్ట్ర విభజన చేసిన కాంగ్రెస్ తాజాగా కడపలో ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేయడం మాతోనే సాధ్యమనే పేరుతో బస్సుయాత్రకు శ్రీకారం చుట్టింది. తెలుగు రాష్ట్రాల మధ్య సమన్యాయం చేయకుండా కాంగ్రెస్ వివక్షను పాటించింది. కాంగ్రెస్ చేసిన తప్పిదానికి విభజిత రాష్ట్రప్రజానీకం తీవ్ర మూల్యం చెల్లించుకోవాల్సి వచ్చింది. ఇటువంటి పరిస్థితుల్లో రాష్ట్రంలో పాదుకునేందుకు వివిధ రకాలుగా ప్రయత్నాలు చేస్తూవస్తోంది. గతంలో చేసిన తప్పిదాలను సరిదిద్దుకునేందుకు ఉక్కు పరిశ్రమ ఏర్పాటు హామీని మరోసారి తెర మీదికి తీసుకొచ్చింది. 2014 సార్వత్రిక ఎన్నికల అనంతరం తొమ్మిదిన్నరేళ్లుగా రాష్ట్ర విభజన హామీలను నెరవేర్చాలని కోరుతూ వామపక్షాల ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఉద్యమాల్ని చేపట్టిన సంగతి తెలిసిందే. పార్లమెంటులో యుపిఎ, ఎన్‌డిఎ సంకీర్ణ సర్కార్లు సంయుక్తంగా ఇచ్చిన హామీలను ఎందుకు అమలు చేయడం లేదని నిలదీసిన పాపాన పోలేదు. 2024 సార్వత్రిక ఎన్నికల సమరం సమీపించిన నేపథ్యంలో మరోసారి ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేయాలని కోరుతూ యాత్రల పేరుతో ముందుకు వచ్చింది. గతంలో సిపిఎం జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి కడప ఉక్కు బహిరంగసభలో పాల్గొన్న సమయంలో ప్రతిపక్ష పార్టీ హోదాలో కాంగ్రెస్ పార్టీ పార్లమెంటులో నిలదీసిన ప్రయత్నం చేసి ఉంటే ప్రయోజనం ఉండేది. ఎన్‌డిఎలోని బిజెపి ప్రభుత్వం ఫీజుబులిటీ లేదనే పేరుతో కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేయడం సాధ్యం కాదని నాటకాలు ఆడుతుండడం తెలిసిందే. కడపలో ఐరన్‌ఓర్, డోలమైట్, సున్నపురాయి, ఇతర ముడి ఖనిజ వనరులు పుష్కలముగా ఉన్న సంగతి తెలిసిందే. ఇటువంటి ప్రాంతంలో ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేయడం సాధ్యం గాకపోవడ మేమిటి, ఎటువంటి ముడి ఖనిజాలు లేని ముంబయ్, బెంగళూరు, విశాఖపట్నం వంటి ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన ఉక్కు పరిశ్రమలు ఎలా లాభసాటిగా నడుస్తున్నాయో తెలియజేయాల్సిన అవసరం ఉంది. రాష్ట్రంలో బిజెపికి ఎలాంటి రాజకీయ ప్రయోజనం లేకపోవడం వల్లే తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందనే విమర్శ పెద్దఎత్తున వినిపిస్తోంది. ప్రస్తుత ప్రపం చార్థికానికి రియల్ రంగం ఊతమిస్తున్న నేపథ్యంలో ఉక్కు ఉత్పత్తుల వినియోగం రెట్టింపు అవసరమనే నివేదికలు ఘోషిస్తుండగా దేశంలోనే అంత్యంత వెనకబడిన ప్రాంతమైన రాయలసీమ ప్రజల జీవితాలతో కాంగ్రెస్, బిజెపి ఆడుకోవడం ఆందోళనకరం. ఏదేమైనా కేంద్రంలోని అధికార, ప్రతిపక్ష పార్టీలు సంయుక్తంగా సెయిల్ ఆధ్వర్యంలో జిల్లాలో ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందనడంలో సందేహం లేదు.

- ప్రజాశక్తి- కడప ప్రతినిధి

మణి కుటుంబానికి నగదు, నిత్యావసరాలు అందిస్తున్న తాళ్లపాక సుబ్రహ్మణ్యం

బాధితుడికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-పుల్లంపేట

మండల పరిధిలోని రెడ్డిపల్లిచెరువు కట్ట దగ్గర ఎస్‌టి కాలనీలో విద్యుత్‌షాక్‌కు గురై చికిత్స పొందుతున్న తుపాకుల మణి కుటుంబానికి తాళ్లపాక చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తాళ్లపాక సుబ్రహ్మణ్యం చేయూతనిచ్చారు. వారి కుటుంబానికి నగదుతో పాటు నెలకు సరిపడా నిత్యావసర సరుకులు శనివారం నాడు పంపిణీ చేశారు. మణి కుటుంబానికి ఎల్లవేళలా సహాయ సహకారాలు అందించి వారికి తోడుగా ఉంటామని చెప్పారు. సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ నిరుపేద వర్గాలకు చెందిన యువతకు సహాయ సహకారాలు చేస్తూ, వారికి భరోసా నివ్వడం ట్రస్ట్ ముఖ్య ఉద్దేశ్యమన్నారు. మణి ఆరోగ్య పరిస్థితి క్షీణించి ఉండటం వలన తమ ట్రస్ట్ ద్వారా కొంత సహకారం అందించడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో మహాజన రాష్ట్ర సమితి యువజన అధ్యక్షులు లేబాకు మస్తానయ్య, మహాజన రాష్ట్ర సమితి కార్యకర్తలు పాల్గొన్నారు.

బిటి కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపల్ కోదండపాణి మృతి

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

మదనపల్లె చారిత్రాత్మక బెసెంట్ థియోసాఫికల్ కాలేజీ రిటైర్డ్ ప్రిన్సిపల్ దాసరిరాజు కోదండపాణి శనివారం మృతి చెందారు. ఈ సందర్భంగా కళాశాలలో అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు కోదండపాణి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కళాశాల అభివృద్ధికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఆయన తోటి తమకు ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు కలిసి కోదండపాణి నివాసానికి ప్రదర్శనగా వెళ్లి ఆయన భౌతిక కాయానికి నివాళులర్పించి తమ సంతాపం వ్యక్తం చేశారు.

నగర పంచాయతీ కార్యాలయంలో పరిసరాలను శుభ్రం చేస్తున్న కార్మికులు

మెరుగైన పారిశుధ్యానికి కృషి

ప్రజాశక్తి-బి.కొత్తకోట

పట్టణంలో మెరుగైన పారిశుధ్యం కల్పించడానికి నిరంతరం కృషి చేస్తున్నట్లు నగర పంచాయతీ కమిషనర్ పి.ఆర్.మనోహర్ పేర్కొన్నారు. క్లీన్ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా శనివారం పట్టణంలోని ప్రభుత్వ కార్యాలయం మరియు నగర పంచాయతీ నందు పరిసరాల్లో చెత్తాచెదారాన్ని తొలగించి, మురుగునీటి కాలువలను శుభ్రం చేయించారు. అనంతరం దోమల నివారణకు అబెట్ ద్రావణాన్ని పిచికారీ చేయించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల బారిన పడకుండా పట్టణ ప్రజలను రక్షించేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందిం చామన్నారు. ప్రతిరోజు పట్టణంలోని ఏదో ఒక వార్డులో పరిసరాలను శుభ్రం చేయిస్తున్నామన్నారు. పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించనప్పుడే సంపూర్ణ ఆరోగ్యంతో జీవించ వచ్చునన్నారు. పరిసరాల పరిశుభ్రతపై పట్టణ ప్రజలకు అవగాహన కల్పించామన్నారు.

శ్రీనివాసరాజును సన్మానిస్తున్న గ్రామస్తులు

లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో శ్రీనివాసరాజు

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

మండల పరిధిలోని భువనగిరిపల్లెకు చెందిన గ్రామ పెద్దలు, యువకులు, జనసైనికుల ఆహ్వానం మేరకు శనివారం భువనగిరి పల్లెలో వెలసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి దర్శనార్థం డిఆర్‌డిఎ మాజీ రాష్ట్ర అధికారి యల్లటూరు శ్రీనివాసరాజు భువనగిరి పల్లెకు వెళ్లి స్వామివారిని దర్శించుకున్నారు. ప్రజలు, యువకులు, జనసేన పార్టీ సైనికులు ఆయనను ఘనంగా ఆహ్వానించారు. కార్యక్ర మంలో రాజంపేట నాయకులు గుణకల చిన్న, గుగ్గిళ్ళ గంగాధర్, గురువుగారి వాసు, కిచ్చుగారి శివయ్య, మౌలా, మారయ్య, బాలసాయి, మల్లికార్జున, ఎన్.హరి, మురళి, రాజాచారి, దర్బార్, హరి, భువనగిరిపల్లి, జనసైనికులు మన్నేరు వెంకట సుబ్బయ్య, మల్లెం సుబ్బయ్య, కోలాటం హరి, నరసింహ, కొండాహరి, నరేష్, నాగరాజు, శంకరయ్య, గుర్రంకొండ నరసింహులు, మల్లిఖార్జున, రఘుపతి, శివయ్య, సూరి పాల్గొన్నారు.

వేలం నోటీసు

కడప అఫీషియల్ రిసీవరు వారి కోర్టులో

ఐ.పి.నెం.3/2020,

గౌరవ రాజంపేట ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో

ఐ.పి. నెం.5/2018

1. మలిశెట్టి బాలాజీ, తండ్రి చెంచయ్య, నాగవరం(పో), చిట్వేలి (మం), అన్నమయ్య జిల్లా.
2. మద్దిన సుబ్బరాయుడు.Died L.R.S. ఎం. నాగేశ్వరమ్మ,
3.కె. వెంకటేష్, తండ్రి నాగేశ్వరయ్య. నాగవరం (పో).చిట్వేలి (మం)
4. కె.కాంతమ్మ,భర్త కె. సుబ్బరామయ్య. ...పిటీషనర్స్

వర్సెస్

1. కరణం సుబ్బారావు, నాగవరం (పో). ఎన్.ఉప్పరపల్లి (గ్రా). చిట్వేలి మం., అన్నమయ్య జిల్లా. 2.పాపిరెడ్డిగారి రామచంద్రారెడ్డి, తండ్రి వెంకటరెడ్డి, కాపుపల్లి, మంగంపేట (పో),ఓబులవారిపల్లి, (మం), అన్నమయ్య జిల్లా. ...రెస్పాండెంట్స్

వేలం నోటీసు

ఐ.పిలో 1 వ రెస్పాండెంట్ పిటీషనర్లకు ఇవ్వవలసిన బాకీకి గాను కోర్టు నందు డిక్రీ పొంది ఉన్నారు. డిక్రీ మొత్తమును చెల్లించకూడదని షెడ్యూల్ దాఖలా ఆస్తిని 1వ రెస్పాండెంట్ అయిన కరణం సుబ్బారావు, రెండవ రెస్పాండెంట్ అయిన పాపిరెడ్డిగారి రామచంద్రారెడ్డి పేరున వ్రాయించి రిజిష్టరు దస్తావేజును రద్దుపరిచి 1వ రెస్పాండెంట్లు ఇన్సాల్వెంట్లుగా రాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు రాజంపేట వారు తీర్మాణించి ఉన్నందున సదరు 1వ రెస్పాండెంట్లు అప్పులను చెల్లించుటకు గాను షెడ్యూల్ దాఖలా ఆస్తిని రాజశ్రీ కడప అఫీషియల్ రిసీవరు వారి కోర్టులో 18-10-2023 వ తేదీన ఉదయం 11 గంటలకు వేలం వేయబడును. సదరు వేలం పాటలో ఎవరైనా పాల్గొనవచ్చును అని తెలియచేయడమైనది.

షెడ్యూల్

అన్నమయ్య జిల్లా, రైల్వేకోడూరు టౌన్. రంగనాయకులపేట సర్వే నెం. 32లో 4 అంకణముల ఇండ్లు డోర్ నెం. 9/638, 20-9
చెక్కుబంది.
తూర్పు : నార్థాల క్రిష్ణయ్య, పడమర: 20 అడుగులరోడ్డు, ఉత్తరం : నీలపూజాచారి. దక్షిణం: ముక్కంటి నాగరాజు,

//By order of the Court//

పి.సురేష్ కుమార్,

పిటీషనర్స్ తరపు న్యాయవాది, రాజంపేట.

వన్యప్రాణుల సంరక్షణపై అవగాహన

ప్రజాశక్తి-తంబళ్లపల్లి

వన్యప్రాణుల సంరక్షణ వారోత్సవాలలో భాగంగా శనివారం కస్తూర్బా బాలికల గురుకుల పాఠశాలలో వన్య ప్రాణుల సంరక్షణపై అవగాహన సదస్సు జరిగింది. బాలికలకు అడవులు అన్ని ప్రాంతా లలో సంరక్షణపై వ్యాసరచన పోటీ నిర్వహించి 6 నుంచి10 తరగతుల విద్యార్థు లకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో విఎస్ఎస్ చైర్మన్ భాస్కర్‌రెడ్డి, ప్రిన్సిపల్. ఆలయ ధర్మకర్త ప్రభాకర్‌రెడ్డి, ఎబిలు రామ రాజురెడ్డి వరప్రసాద్‌లు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

-ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

ప్రజాశక్తి-కలికిరి

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రభుత్వం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక సచివాలయం-2 పరిధిలో ఇందిరమ్మ కాలనీలో అధికారులు, నాయకులతో కలిసి పర్యటించారు. ఇంటింటికి వెళ్లి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని ఆరా తీశారు. ఇందిరమ్మ కాలనీ తాగునీటి సమస్యలపై ప్రజలు లేవ నెత్తగా సంబంధిత అధికారులతో అక్కడి కక్కడే పరిష్కారం చేసి సమస్యను పరిష్కరించారు. నీటి కొరత లేకుండా చూస్తానని హామీనిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్నారని అన్నారు. నవరత్నాలతో పేద, మధ్య తరగతి కుటుంబాల్లో వెలుగులు నింపారని అన్నారు. సంక్షేమ పాలన కోసం మరోమారు వైఎస్‌ఆర్ ప్రభుత్వానికి అండగా నిలిచి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరోమారు ముఖ్య మంత్రిని చేయాలని కోరారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ చింతల రమేష్ రెడ్డి, ఎంపిఇఒ వేంపల్లి నూర్జహాన్, జడ్పిటిసి పద్మజా లోకవర్ధన్, ఎస్‌సిసెల్ కార్యదర్శి వి.హరి, సర్పంచ్ వెంకటరెడ్డి, ప్రచార కార్యదర్శి ఆగామొద్దీన్, ఎంపిడిఒ గంగయ్యయాదవ్, తహశీల్దార్ భాగ్యలత, పంచాయతీ ఇఒ ఉదయకుమార్, సహకార బ్యాంక్ చైర్మన్ నల్లారి శ్రీకర్ రెడ్డి, ఎంపిటిసి బోగేస్, వైస్ ఎంపిపి శ్రీకాంత్ యాదవ్, వార్డ్ మెంబర్లు అజయ్, ఖాదర్బాషా, విశ్వనాథ, సోషల్ మీడియా అధినేత భాను ప్రకాష్, మూర్తి, నాయకులు మధు రెడ్డి, సచివాలయ సిబ్బంది. వాలంటీర్లు పాల్గొన్నారు.

ప్రజల నుంచి సమస్యలు అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే

హేమకుమార్ సేవలు ప్రశంసనీయం

హేమకుమార్ సమాధి వద్ద నివాళి అర్పిస్తున్న నాగార్జునరెడ్డి

ప్రజాశక్తి-గాలివీడు

రిటైర్డ్ డిఎస్‌పి గొర్ల ముదువేటి హేమకుమార్ చేసిన సేవలను ప్రశంసనీయమని రిటైర్డ్ హైకోర్టు జడ్జి, రాష్ట్ర ఎలక్ట్రిసిటీ బోర్డ్ చైర్మన్ నాగార్జునరెడ్డి పేర్కొన్నారు. శనివారం ఫక్కిరారెడ్డిగారిపల్లెలో గొర్ల ముదివేటి హేమకుమార్ సమాధి వద్ద పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూతాను హైకోర్టు జడ్జిగా పని చేస్తున్నప్పుడు మా ఇద్దరి మధ్య మంచి స్నేహ సంధాలు ఉండేవని గుర్తు చేసుకున్నారు. ఆయన మరణించిన రోజు రాలేకపోవడంతో చాలా బాధపడ్డానని అన్నారు. కర్మకాండ సందర్భంగా ఆయన సమాధి వద్ద నివాళులర్పించానని తెలిపారు. అనంతరం రిటైర్ డిఎస్‌పి భార్య రమాదేవి, తమ్ముడు పృథ్విరాజ్, రేవతి, కుమార్తె లక్ష్మిప్రియాను పరామర్శిం చారు. కార్యక్రమంలో డిఇఇ , లక్కిరెడ్డి పల్లి సిఐ వరప్రసాద్, ఎస్ఐ వెంకటశివకుమార్, ట్రాన్స్‌కో ఎఇ, నరేందర్ రెడ్డి, లోకయ్య, శ్రీనివాసులు, మహేష్, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఆరోగ్య సురక్షతో పేదలందరికీ వైద్యం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి వైద్య రంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చారని మదనపల్లి ఎమ్మెల్యే నవాజ్‌బాషా కితాబునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా శనివారం 3,4 వార్డుల ప్రజలకు రామారావు కాలనీలోని మున్సిపల్ ప్రాథమిక పాఠశాల నందు వైద్య పరీక్షలు నిర్వహించారు. 3,4వార్డు కౌన్సిలర్లు రహీం, భానుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే నవాజ్ బాషా ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఆరోగ్యమే మహా భాగ్యం అనే సూక్తిని ఆచరణలో పెట్టేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పేద ప్రజల ఆరోగ్యానికి పెద్దపీట వేస్తున్నారన్నారు. కార్యక్రమంలో జెసిఎస్ ఇన్‌ఛార్జిలు అనంత మునిశేఖర్, బావా జాన్,కౌన్సిలర్లు భాను, రహీం, ఎస్.వి. రమణ, రాజేష్, ఎం.వి.రమణ, బి.ఎ.ఖాజా, సుగుణ ఆంజనేయులు, ఈశ్వర్ నాయక్, సుధాకర్, సరితా బాల గంగాధర్‌రెడ్డి, రేణుకమ్మ, నాయకులు రఫీక్‌అహ్మద్, పురుం సహదేవ, మదనపల్లి మండల స్పెషల్ ఆఫీసర్ ధనలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ ప్రమీల, మున్సిపల్ ఎఇ శిరీషా, వైద్యులు, వైద్య సిబ్బంది, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. **పుల్లంపేట :** మండల పరిధిలోని జాగువారిపల్లి గ్రామ సచివాలయ పరిధిలో శనివారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో ఎంపిపి ముద్దా బాబుల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో కూడా ఇలాంటి కార్యక్రమాన్ని చేపట్టలేదని, సీఎం జగన్‌మోహన్‌రెడ్డి వల్లే ఇది సాధ్యమైందని చెప్పారు. గతంలో వైఎస్ రాజశేఖరరెడ్డి ఆరోగ్యశ్రీ పథకాన్ని తీసుకువచ్చి ఎంతో మంది పేదల జీవితాల్లో వెలుగులు నింపారని తెలిపారు. తండ్రికి తగ్గ తనయుడిగా రెండు అడుగులు ముందుకు వేసి ఆరోగ్యశ్రీని పటిష్టం చేశారని అన్నారు. 3256 వ్యాధులకు వైద్య సేవలు అందిస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఒ రఘురాం, తహశీల్దార్ నరసింహ కుమార్, డాక్టర్ మనోజ్, సొసైటీ చైర్మన్ రంగారెడ్డి, సుదర్శన్‌రెడ్డి, స్థానిక నాయకులు నరసింహారెడ్డి పాల్గొన్నారు. **కలకడ :** మండలంలోని కదిరాయి చెరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఎంపిపి శ్రీదేవి రవికుమార్ తెలిపారు. గ్రామంలోని ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపి ఈ అవకాశాన్ని సద్వినియోపరుచుకోవాలన్నారు. **గాలివీడు :** గ్రామీణ ప్రజల చెంతకే వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయని వైస్ ఎంపిపి-1 యధుభూషణ్‌రెడ్డి పేర్కొన్నారు. మండలం లోని తూముకుంట గ్రామ సచివాలయం దగ్గర నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో ,ఎంపిడిఒ శేఖర్ నాయక్, యంపిటిసి షానవాజ్ ధర్మారెడ్డి ఆంజనేయరెడ్డి ఐదుగురు స్పెసలిస్ట్ డాక్టర్లు పంచాయతీ సెక్రటరీ పలువురు గ్రామ వైసిపి నాయకులు, కార్యకర్తలు, ఎఎన్ఎంలు, ఆశావర్కర్లు, వాలంటీర్లు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

మదనపల్లి : సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నవాజ్‌బాషా

విద్యార్థులకు సాంకేతిక అక్షరాస్యత అవసరం

ప్రజాశక్తి-రైల్వేకోడూరు

విద్యార్థులకు ఆర్థిక,సాంకేతిక అక్షరాస్యత అవసరమని ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ చైర్మన్ రాకేష్ కశ్యప్ అన్నారు. శనివారం స్థానిక శ్రీసాయిడిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ ముత్యాల పెంచలయ్య, డైరెక్టర్ శ్రీనివాసులు సహకారంతో ఎపిజిబి స్థానిక మేనేజర్లు జాతీయ వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి బ్యాంక్ (నాబార్డ్) సౌజన్యంతో అస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రామ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులకు ఆర్థిక సాంకేతిక అక్షరాస్యత సదస్సులో భాగంగా చైర్మన్ మాట్లాడుతూ అన్ని వర్గాలకు విద్య అందించడమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఎంచుకొని ఆ లక్ష్యాన్ని సమర్థవంతంగా పూర్తి చేసి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని అన్నారు. విద్యార్థులందరూ ఇప్పటినుంచే సేవింగ్స్ పైన దృష్టి ఉంచాలని చెప్పారు. ఈరోజు చేసిన సేవింగ్స్ కష్ట కాలంలో ఉపయోగపడతాయని ప్రతి ఒక్కరూ బ్యాంకు ఖాతాను కలిగి ఉండాలని ఆయన సూచించారు. విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకునేందుకు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. బ్యాంకు ఖాతాలు ప్రారంభించిన విద్యార్థులకు పాస్ పుస్తకాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎపిజిబి ఆర్ఎం సుశాంత్ స్వరూప్, నాబార్డ్ డిడిఎం విజయ్‌విహారి, ఎపిజిబి మేనేజర్లు శాంత రాజ్, రాచపూటి వాసు, ప్రసాద్, ఝాన్సీరాణి, శేషాద్రి, సాయి సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో ఐదు గేదెలు మృతి

ప్రజాశక్తి-నందలూరు

మండలపరిధిలోని కుందానెల్లూరు గ్రామంలో విద్యుదాఘాతానికి గురై ఐదు గేదెలు మృతి చెందాయి. గ్రామంలోని ఒక పొలంలో పంట నష్టం జరగకుండా, జంతువులు ప్రవేశించకుండా ఏర్పాటు చేసిన విద్యుత్ కంచె తగిలి ఐదు గేదెలు మృతి చెందాయని గేదెల యజమానులు తుంటి సుబ్బారాయుడు, తుంటి ఎల్లయ్య లు తెలిపారు. మృతి చెందిన గేదెలన్నీ సూటివని, ప్రభుత్వ ఆదుకోవాలని కోరారు.

బాలికల వసతి గృహంలో ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి-పుల్లంపేట

మండల పరిధిలోని బాలికల వసతి గృహాన్ని ఎఎస్‌డబ్ల్యూ శ్రీనివాసమూర్తి శనివారంఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాధారణ తనిఖీలలో భాగంగానే వసతి గృహాన్ని తనిఖీ చేయడం జరిగిందన్నారు. హాస్టల్లోని పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం హాస్టల్ వార్డెన్ ఎటువంటి అవకతవకలకు పాల్పడలేదని దీనిపై ఉన్నతాధికారులకు నివేదికలు అందజేస్తామని తెలిపారు. పిల్లలకు ఉదయం, రాత్రి మెనూ ప్రకారం భోజనం పెట్టాలని సూచించారు. హాస్టల్ వార్డెన్ మాట్లాడుతూ తనపై వచ్చిన అభియోగాలలో ఎటువంటి వాస్తవం లేదని విద్యార్థులకు రుచికరమైన భోజనమే అందిస్తున్నామని చెప్పారు. తాను ఎటువంటి చిన్న పొరపాటు కూడా చేయలేదని తనపై కావాలని నిందలు మోపారని వార్డెన్ తెలిపారు.

పల్లెనిద్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి : ఎంపిపి

ప్రజాశక్తి-కలకడ

పల్లెనిద్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపిపి శ్రీదేవి రవికుమార్ కొనియాడారు. శనివారం మండల కేంద్రమైన కలకడ మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి సూచనల మేరకు వై ఎపి నీడ్స్ జగన్ అనే కార్యక్రమం గురించి సమావేశం ఏర్పాటు చేసి, ఈ కార్యక్రమం ద్వారా ప్రతి సచివాలయంలో అధికారులు , సచివాలయం సిబ్బంది తో కలిసి సంక్షేమ పథకాలు ద్వారా ఎంత మంది లబ్ధి చేకూరుతాఉందో వాటి వివరాల బోర్డును ఆవిష్కరణ చేయడం జరుగుతుందన్నారు. పార్టీ జెండాను ఎగరవేసి, పంచాయతీ పరిధిలో ఉన్న ముఖ్య నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని, మన ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, పరిపాలన గురించి వివరించాలన్నారు. గత ప్రభుత్వంలో చంద్రబాబు నాయుడు మేనిఫెస్టోలో చెప్పిన హామీలను గురించి, మన ప్రభుత్వంలో మేనిఫెస్టోలో చెప్పిన హామీలను గురించి నెరవేర్చిన విధానం గురించి వివరించాలన్నారు. ఇంటి యజమాని ద్వారా వారి మద్దతుని కోరి, సాయంత్రము అందరితో కలిసి భోజనం చేసి , పల్లెనిద్ర కార్యక్రమాన్ని చేపట్టి ఆరోజు అక్కడున్న ప్రజలతో మమేకమై వారికేమైనా సమస్యలు ఉన్నచో వాటిని పరిష్కరించే దిశగా కృషి చేయడం చేయడం జరుగుతుందన్నారు. నాయకులు కమలాకర్ రెడ్డి , సింగల్ విండో అధ్యక్షులు బాబురెడ్డి, ఆర్‌బికె చైర్మన్ హరినాథ్‌రెడ్డి, నడించర్ల ఎంపిటిసి కృష్ణారెడ్డి, సర్పంచ్ నరసింహారెడ్డి, సర్పంచ్ సురేష్ నాయక్, వినుకొండ పాలెం వైస్ ఎంపిపి ఈశ్వర్ నాయుడు, మండల కన్వీనర్ మోహన్‌రాజా, ప్రత్యేక ఆహ్వానితులు కిషోర్‌లు పాల్గొన్నారు.

స్కాలర్‌షిప్‌లకు దరఖాస్తు చేసుకోండి

ప్రజాశక్తి-రామాపురం

ఇంజినీరింగ్, మెడిసిన్‌లో రెండు వేల లోపు ర్యాంకు సాధించిన విద్యార్థులు ఈనెల 14 లోపు దరఖాస్తు చేసుకోవాలని శ్రీ సద్గురు దర్గా స్వామీజీ ట్రస్ట్ నిర్వాహకుడు సత్యమయ్య తెలిపారు. మండలంలోని నీలకంఠరావుపేట దర్గాలోని శ్రీ దర్బార్ సాయినగరంలో వెలసిన దర్గా స్వామీజీ ట్రస్ట్ ద్వారా 2022-2023 విద్యా సంవత్సరానికి గాను ఇంజినీ రింగ్, మెడిసిన్‌లో రామాపురం, రాయచోటి, లక్కిరెడ్డిపల్లె మండలాలకు చెందిన విద్యార్థులు రూ.వేలు లోపు ర్యాంకు కలిగిన విద్యార్థులకు ఒక్కో విద్యార్థికి పదివేల రూపాయలు చొప్పున స్కాలర్‌షిప్ ఇవ్వడం జరుగు తుంద న్నారు. స్కాలర్షిప్‌కు అర్హులైన విద్యార్థులు 94414 02901 నంబరును సంప్రదించాలని స్వామి తెలిపారు.

చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోను రాణించ గలిగినప్పుడు ఉజ్వల భవిష్యత్తును అందుకోవడం సులభతరమవుతుందని ఎమ్మెల్యే నవాజ్ బాషా పేర్కొన్నారు. శనివారం మదనపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో 67వ ఎస్‌జిఎఫ్ అంతర్ జిల్లా అండర్-19 బాలురు, బాలికల ఫుట్‌బాల్ పోటీలను ఎమ్మెల్యే నవాజ్ బాషా ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా క్రీడాకారులను ఉద్దేశించి అయన మాట్లాడుతు ప్రతి విద్యార్థి చదువులోనే కాకుండా క్రీడా పోటీలలో పాల్గొని మంచి ప్రతిభ ను ప్రదర్శించి విజయం సాధించాలన్నారు. విద్యార్థులు ఆటల పోటీలలో క్రీడాస్ఫూర్తిని అలవరచు కోని విజయాలు సాధించినప్పుడే గుర్తింపు వస్తుందన్నారు. ఈ ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యేతోపాటు వైసిపి నాయకులు, తిరుమల గ్రానైట్స్ అధినేత వరదారెడ్డి నారద రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల్లో బాగా రాణించి ఏదైనా పాఠశాలకు, మండలానికి, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలన్నారు. విద్యార్థులు తమ అభిరుచి మేరకు క్రీడలను ఎంచుకొని అద్భుతంగా రాణించాలన్నారు.విద్యతో పాటు అన్ని విభాగాల్లో రాణించినప్పుడే విద్యార్థులకు గుర్తింపు లభిస్తుందన్నారు. కార్యక్రమంలో ఎంపిపి ఇ.రెడ్డెమ్మ, వెలుగుచంద్ర, మున్సిపల్ వైస్‌చైర్మన్ నూర్ అజామ్, మున్సిపల్ కౌన్సిలర్లు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఫుట్‌బాల్ పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

నాగార్జునచారికి శుభాకాంక్షలు తెలుపుతున్న జగన్మోహన్‌రాజు

ఘనంగా నాగార్జునచారి జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-వీరబల్లి

మండలంలోని మట్లి సర్పంచ్ సోమారపు నాగార్జునచారి సేవలు అభినందనీయమని నియోజకవర్గ టిడిపి నాయకులు జగన్మోహన్‌రాజు పేర్కొన్నారు. నాగార్జునచారి జన్మదిన వేడుకలను శనివారం మట్లి పంచాయతీలో ఘనంగా నిర్వహించారు. పుట్టినరోజు సందర్భంగా పెద్దూరు, తోగటపల్లి, ఎల్లంపల్లి, వడ్డేపల్లి, పక్కనే ఉన్న పంచాయతీ నుంచి పెద్ద ఎత్తున ప్రజలు వచ్చారు. టిడిపి నాయకులు రాజంపేట ఇంచార్జ్ రాజు విద్యా సంస్థ అధినేత జగన్ హన్ రాజు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, మధ్య ఘనంగా జన్మదిన వేడుకలు జరిగా యి. ప్రతి గ్రామం నుంచి టిడిపి నాయకుల ఆధ్వర్యంలో కేకులను తీసుకొచ్చి సర్పంచ్ నాగార్జున చారితో కేక్ కట్ చేసి ప్రజలకు పంచిపెట్టారు. జగన్మోహన్‌రాజు నాగార్జునచారికి పూలమాలవేసి శాలువా కప్పి సన్మానించారు. మట్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుకు విద్యాసామగ్రిని పంచిపెట్టారు. 150 మంది విద్యార్థులకు జన్మదిన వేడుకలు సందర్భంగా కంపాక్స్ బహుమతిగా అందజేశారు. టిడిపి కార్యకర్తలు, అభిమానులు, స్కూల్ యాజమాన్యం, విద్యార్థులు, సచివాల సిబ్బంది, ప్రజలు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు భానుగోపాల్ రాజు, మహిళా అధ్యక్షురాలు నాగా సుబ్బమ్మ, నేతి రమేష్, బూసయ్య, నంద, లక్ష్మయ్య, వెంకటేశ్వర్లు, చలపతి, కేశవులు, వెంకటరమణ, డీజే అనిల్, లోకేశ్వర, ప్రజలు పాల్గొన్నారు.

ప్రతిభ చాటిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

తేక్వాండోలో సత్తా చాటిన మోడల్ స్కూల్ విద్యార్థులు

ప్రజాశక్తి-పుల్లంపేట

మండల పరిధిలోని ఆదర్శ పాఠశాలలో చదువును విద్యార్థులు ఇటీవల గోవాలో జరిగిన తేక్వాండో ఫిట్ ఇండియా నేషనల్ ఛాంపియన్ షిప్‌లో నాలుగు గోల్డ్ మెడల్స్, మూడు సిల్వర్ మెడల్స్, రెండు బ్రౌన్ మెడల్స్ సాధించారని కళాశాల ప్రిన్సిపల్ లీలాశ్రీహరి, పీడీ నీలకంఠరావు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భార్గవి, తేజస్విని, లహరి, రితీష్ విద్యార్థులు గోల్డ్ మెడల్ సాధించారని అన్నారు. జోష్ణ, నికిత, ఎగ్నేశ్వరి విద్యార్థులు సిల్వర్ మెడల్ సాధించారని, శివ ప్రసన్న, అనూష విద్యార్థులు బ్రౌన్ మెడల్ సాధించడం గొప్ప విషయమన్నారు. విద్యార్థులను ప్రిన్సిపల్, పీడీ, ఉపాధ్యాయ బృందం అభినందించారు. చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని తెలిపారు.

గ్రామ సచివాలయంలో నగదు రహిత లావాదేవీలు

ప్రజాశక్తి-నందలూరు

మండలంలోని నల్ల తిమ్మయ్యగారిపల్లె గ్రామ సచివాలయంలో నగదురహిత లావాదేవీలను జిల్లా రైతు సంఘం నాయకులు గీతాల నరసింహ రెడ్డి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ప్రజలు పంచాయతీలో చెల్లించావాల్సిన పన్నులు, నగదు లావాదేవీలు ఇక మీదట ఆన్‌లైన్‌లో చెల్లించవచ్చు చెప్పారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో పంచా యతీ కార్యదర్శి, భ్రమరాంబిక, వాలంటీర్స్, ప్రజలు పాల్గొన్నారు.

యాజమాన్య పద్ధతులతో అధిక ఆదాయం

ప్రజాశక్తి-కలికిరి

వ్యవసాయంలో సరైన యాజమాన్య పద్ధతులు పాటిస్తే అధిక ఆదాయం పొందవచ్చని వ్యవసాయ సంచాలకులు ఎంవి.శ్రీకాంత్ రైతులకు సూచించారు. కలికిరి-4 రైతు భరోసా కేంద్రంలో శనివారం రైతులకు పంటల యజమాన్యంపై శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. రైతులకు వివిధ పంటలపై ఆశించు చీడపీడలు, వాటి నివారణ గురించి రైతులకు వివరించారు. ముఖ్యంగా నానో యూరియా వాడకం గురించి రైతులకు అవగాహన కల్పించారు. చిరుదాన్యాల సాగు, వాటి ఆవశ్యకత గురించి తెలియజేశారు. నారింజ సాగు చేయుదలచిన రైతులు ఎవరైన ఉన్నట్లయితే తిరుపతిలో గల చీని, నిమ్మ పరిశోదన కేంద్రం పెరుమాళ్ళపల్లిలో నాణ్యమైన నారింజ మొక్కలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. వ్యవసాయ అధికారిని మమతారెడ్డి మాట్లడుతూ డ్రోన్ ఉపయోగాలు వాటి పని తీరు, ప్రభుత్వ రాయితీ గురించి రైతులకు అవగాహన కల్పించారు. డ్రోన్ కొనుగొలు చేయుటకు ఆసక్తిగల రైతులు వ్యవసాయధికారి వారి కార్యాల యాన్ని సంప్రదించాలని సూచించారు. కార్యక్రమానికి రైతుభరోసా కేంద్ర సిబ్బంది. బి.ఇంద్రజ, ఎం రాజ్ కుమార్ పాల్గొన్నారు.

ఘనంగా ప్రేమ్‌చంద్ 88వ వర్ధంతి

ప్రజాశక్తి-పుల్లంపేట

మండల పరిధిలోని టి.కమ్మపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ప్రముఖ హిందీ రచయిత ప్రేమ్‌చంద్ 88వ వర్ధంతి సందర్భంగా హిందీ ఉపాధ్యాయుడు సయ్యద్ సర్తాజ్ హుస్సేన్ ఆధ్వ ర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కే.బబిత అధ్యక్షత వహించి మాట్లాడారు. ప్రేమ్‌చంద్ అభ్యుదయ భావాలు కలిగిన గొప్ప రచయితని కొనియాడారు. హిందీ , ఉర్దూలో అనేక రచనలు చేశారన్నారు. హిందీ ఉపాధ్యాయుడు సయ్యద్ సర్తాజ్ హుస్సేన్ మాట్లాడుతూ హిందీ సాహిత్యానికి ఆయన చేసిన సేవ వెలకట్టలేనిదన్నారు. హిందీలో మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమణారెడ్డి, బాల నరసింహులు, రమణయ్య, ఆసిఫ్‌బాషా, శామీర్ హుస్సేన్, శేషాద్రి, హేమలత, ప్రమీలాకుమారి, విద్యార్థులు పాల్గొన్నారు.

క్రైం కార్నర్

తండ్రిపై తనయుడు హత్యాయత్నం

-అడ్డుకోబోయిన మహిళపై దాడి

ప్రజాశక్తి-ములకలచెరువు

గాయపడిన వెంకటరమణ

మండలంలోని గుడుపల్లిపంచాయతీ గాలివారిపల్లికి చెందిన వెంకటరమణపై తనయుడు కరుణాకర్ కర్రతో దాడి చేసి హత్యా యత్నంకు పాల్పడ్డారని పోలీసులు తెలిపారు. ఘటనను అడ్డు కోబోయిన మరో మహిళ శ్యామల పైన కరుణాకర్ కర్రతో విచక్షణా రహితంగా దాడి చేయగా ఇద్దరూ తీవ్రంగా గాయపడ్డారని చెప్పారు. శుక్రవారం అర్థ రాత్రి సమయంలో నిందితుడు ఈ ఘాతుకానికి పాల్పడినట్లు పేర్కొన్నారు. స్థానికులు గమనించి సమాచారం ఇచ్చారని అన్నారు. క్షతగాత్రులను చికిత్స కోసం 108లో మదనపల్లి జిల్లా ఆస్పత్రికి తరలించినట్లు చెప్పారు. బాధితుల్లో తీవ్రంగా గాయపడ్డ వెంకటరమణ(63) పరిస్థితి విషమించగా డాక్టర్లు తిరుపతి రుయాకు రెఫర్ చేశారన్నారు. ఈఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.